మహిళల రక్షణకు 'భరోసా'

• రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

భరోసా సెంటర్‌ను ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

మహబూబ్‌నగర్, నవంబర్ 12: భరోసా సెంటర్‌తో బాధిత మహిళలకు రక్షణ కల్పించడం తోపాటు వారికి అవసరమైన న్యాయ సహాయం అందించనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మోనప్ప గుట్టలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ప్రతిఒక్కరూ భరోసా సెంటర్ ద్వారా లభించే సేవలు, సదుపాయాలు, కేసు నమోదుపై అవగాహన పెంచుకోవాలన్నారు. మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ రూ. 2.10 కోట్లతో నిర్మించడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ.. బాలలు, మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు జగపతిరావు పాల్గొన్నారు.

మహిళలు అభివృద్ధిలోకి రావాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 12: స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు అభివృద్ధిలోకి రావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మధురానగర్ రెడ్డిహాస్టల్‌లో నిర్వహిస్తున్న మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమం నిర్వహణను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులకు 240మంది లబ్ధిదారులతో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

• పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కొత్త చెరువులో చేపపిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, నవంబర్12: మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలం, పట్టణంలోని కొత్త చెరువులో చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే కోడూరు జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొన్ని తరగతుల్లో జరుగుతున్న డిజిటల్ బోధన తీరును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్స్‌ను పెన్‌డ్రైవ్‌లో శుక్రవారంలోగా అందిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 12: కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థినులతో ఆశయాలు, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఇందిర, ఎస్సీ డీడీ సుదర్శన్, బీసీ, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన ఆహారం అందించాలి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, నవంబర్ 12 : మహిళా శక్తి క్యాంటీన్‌లో నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ చిన్న పిల్లల దవాఖాన సమీపంలో ఎక్లాస్‌పూర్‌కు గ్రామానికి చెందిన శబరి మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలు, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అదనపు కలెక్టర్ బెన్‌షాలంతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్లు సలీం, నాయకులు చంద్రకాంత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

SMT. SAROJINI RAMULAMMA COLLEGE OF PHARMACY
Estd.1998. Seshadrinagar, Mahabubnagar, Ph.No.9848126763
Spot Admissions B.Pharm, Pharm.D for 2024-25
All eligible candidates who have passed Inter Bi.P.C / M.P.C & Who have not taken admission any where may attend "SPOT ADMISSION" held on 16-11-2024 at 11-30 am in the College Campus as per TGCHE, Norms.
Non-Reported Details: B.Pharm-14 Seats and Pharm.D-07 seats.
All the non reported candidates should report before 13-11-2024 otherwise the vacancy will be filled under spot admission.
CORRESPONDENT:9848126763

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★I, M RAGHUVEER, S/o. Hanmanthu, R/o. H.No. 1-74/1, Thipraspalle, Utkoor, Mahabubnagar, Telangana-509 311. Changed My Son Name from M.TEJA to MAKTHAL VEDANSH.
NT-338954
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

• కలెక్టర్ విజయేందిరబోయి

దేవరకద్ర, నవంబర్ 12: ప్రభుత్వం చేపట్టిన సర్వేను ఎన్యుమరేటర్లు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. మంగళవారం దేవరకద్రలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు సర్వేలో ఏమైనా ఇబ్బందులున్నాయా.. సామగ్రి సరిపడా ఉన్నాయ అని తెలుసుకున్నారు. సర్వేకు ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రజలకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేసి వారిని ఎన్యుమరేటర్లు చైతన్యం చేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతిప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని పూర్తి అవగాహన చేసుకొని ఫారం నింపాలని అధికారులకు సూచించారు. సమగ్ర సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు తప్పులకు తావులేకుండా ప్రశాంతగా సర్వే చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు సమాచారం ఇచ్చినంత మాత్రాన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవనే విషయాన్ని గమనించాలన్నారు. కలెక్టర్‌వెంట తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, డీటీ దీపిక, పంచాయతీ కార్యదర్శి సీతానాయక్ తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 12 : కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 4, 5వ వార్డుల్లో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరు, నిర్ణీత ఫారంలో కోడ్‌ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి అనుమానాలు లేకుండా ప్రజలు సర్వేలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, టీపీవో కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో సూచనలు ఇస్తున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

దేవరకద్రలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

తప్పుల్లేకుండా నిర్వహించాలి

మక్తల్, నవంబర్ 12: ఇంటింటి సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ సూచించారు. మంగళవారం మక్తల్‌లోని 11వ వార్డులో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు సర్వేలో ఫారం నింపే సమయంలో తప్పుల్లేకుండా రాయాలని, అలాగే ప్రజలు కూడా సర్వే నిర్వహించే సిబ్బందికి వాస్తవాలు చెప్పి రాయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నర్సింహులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

ఊట్కూర్, నవంబర్ 12: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్థిక, సామాజిక, కులగణన సర్వేను సమగ్రంగా నిర్వహించేందుకు సర్వే అధికారులకు సహకరించాలని మండల ప్రత్యేక ఉమాపతి, తాసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అధికారులు పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి, ఆర్ఐ వెంకటేశ్ ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

భూత్పూర్, నవంబర్ 12: సర్వే నిర్విరామంగా కొనసాగుతున్నది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి సేకరిస్తున్నారు.కుటుంబ సభ్యుల ఆధార్, పట్టా పాస్‌బుక్, ఫోన్ నెంబర్ వివరాలను తీసుకుంటున్నారు. ఒక ఎన్యుమరేటర్‌కు 160ఇండ్లు ఇచ్చినట్లు ఎంపీడీవో ప్రభాకరాచారి తెలిపారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, నవంబర్12: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం కుటుంబ సమగ్ర సర్వే కొనసాగింది. నిర్దేశించిన గ్రామాల్లో సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో భాగంగా 4వ రోజు వరకు మండలంలో 4226 కుటుంబాలను సర్వే చేశారు. మంగళవారం ఎంపీడీవో జయరామ్‌నాయక్ యన్మన్‌గండ్ల, నవాబ్‌పేటలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు.

గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 12 :గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్-3 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో గ్రూప్-3 నిర్వహణ కోసం 13 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4200 మంది అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నట్లు చెప్పారు. 14మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 45మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, నలుగురు రూట్ ఆఫీసర్లు, 13మంది చీఫ్ సూపరింటెండెంట్లను నియమించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, అభ్యర్థులు సకాలంలో చేరుకునే విధంగా అదనపు బస్సులను కేటాయించాలన్నారు. కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో రాంచందర్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 12: ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 19,465 మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 52 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి ఎలాంటి వాహనాలు నిలుపకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించడం తోపాటు ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ నియమించాలన్నారు. సమావేశంలో డీఆర్వో రవి కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

కురుమూర్తివాసా గోవిందా..

• వైభవంగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
• హుండీ ఆదాయం రూ.25,54,805

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 12: చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ సమీపాన కాంచన గుహలో కొలువుదీరిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం అర్చకులు స్వామి వారికి నిత్య పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిదర్శనానికి బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి, కొత్తకుండలలో పచ్చిపులుసు అన్నం, పాయసం తయారు చేసి నైవేద్యాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. స్వామి దర్శనం కోసం మెట్ల ద్వారం మీదుగా వెళ్లి మొదటగా ఉద్దాల మండపంలో ఉద్దాలను దర్శనం చేసుకుని, అనంతరం గర్భగుడి వద్ద స్వామి దర్శనం చేసుకుని తన్మయత్వం చెందారు. జాతర ప్రాంగణమంతా సందడిగా మారింది.

మొదటి హుండీ ఆదాయం రూ.25,54,805

కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి హుండీలో భక్తులు వేసిన కానుకలు, డబ్బులను మంగళవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, పాలక మండలి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో లెక్కించారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి హుండీ ఆదాయం రూ.25,54,805 వచ్చినట్లు తెలిపారు.

జాతరలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

కురుమూర్తి జాతర ప్రాంగణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మంగళవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలిసి చింతకుంట ఎస్సై శేఖర్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. వ్యక్తికి(70)ఏండ్లు, వృత్తి బిక్షాటన ఉండొచ్చని తెలిపారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు చింతకుంట పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

దవాఖానలో తల్లిపాల బ్యాంకు స్థాపన

మహబూబ్‌నగర్, నవంబర్ 12: ప్రభుత్వ జనరల్ దవాఖానలో సుషేనా హెల్త్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరిందని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లాదవాఖానలో ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్, కంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను స్థాపించేందుకు చొరవ తీసుకున్నాయి. ఈ సహకారంతో శిశుపాలు (బ్రెస్ట్ మిల్క్) ప్రదానం, నిల్వ చేయడం, లాక్టేషన్ మద్దతు వంటి సేవలు అందించి, తల్లులు, శిశువుల ఆరోగ్యం మెరుగుపరచడంలో సహాయపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పీడియాట్రిక్ విభాగ అధిపతి సురేశ్, అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీకాంత్, ఫౌండేషన్ డైరెక్టర్ ప్రాజెక్టు ఉదయ్ శంకర్‌రాజు, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఎక్కబోయి కిందపడిన మహిళ

మహమ్మదాబాద్, నవంబర్ 12: మండలంలోని రామాలయం వంతెన వద్ద ఓ మహిళ బస్సు ఎక్కబోయి కిందపడి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. ప్రయాణికుల కథనం ప్రకారం.. మహమ్మదాబాద్‌కు చెందిన బాలమ్మ గ్రామ సమీపంలోని రామాలయం బ్రిడ్జి వద్ద బస్సు ఎక్కబోయి కింద పడడంతో బస్సు వెనక టైర్లు కాలుపై వెళ్లడంతో కాలుకు బలమైన గాయాలయ్యాయి. ప్రయాణికులు వెంటనే 108లో జిల్లా దవాఖానకు తరలించారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

డా.త్రివేణికి డాక్టరేట్ అందజేసిన ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 12: ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శ్రీరామ్ త్రివేణి డాక్టరేట్ సాధించడంపై ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది మంగళవారం అభినందించారు. యూపీలోని గ్లోకల్ యూనివర్సిటీలో గైడ్ టీచర్ క్రిషన్‌పాల్ ఆధ్వర్యంలో 'ఎంపిక చేసిన పప్పు ధాన్యాల పంటలలో వేరు ముడి నిమటోడ్ల ముట్టడిపై వాయు కాలుష్య కారకాల ప్రభావం' అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ వరించింది. ఈ సందర్భంగా అధ్యాపకురాలు శ్రీరామ్ త్రివేణి తనకు డాక్టరేట్ రావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 12 : అమ్మాయిలు అప్రమత్తంగా ఉండడంతోపాటు మహిళలు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి సూచించారు. జిల్లా కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల కార్మికుల నిర్మూలన అంశంపై విశదీకరించారు. న్యాయపరమైన విషయాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ యోగేశ్వర్ యాదవ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ మల్లారెడ్డి, ఎస్‌వో శంకరమ్మ, సీఆర్‌టీలు, పీజీ సీఆర్ టీలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నర్సప్ప సేవలు మరువలేనివి

• మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, నవంబర్ 12: మాజీ మంత్రి నర్సప్ప సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని అమిస్తాపూర్‌కు చెందిన మాజీ మంత్రి నర్సప్ప వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమిస్తాపూర్‌లో నర్సప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రదీప్‌గౌడ్, నాగిరెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్, కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సప్ప విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

డీఈవోగా ప్రవీణ్‌కుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 12: మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్‌ఏసీ)గా ఏ.ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్, జోగుళాంబగద్వాల జిల్లాల ఇన్‌చార్జీగా ప్రవీణ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన ప్రస్తుతం వికారాబాద్ డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

మూసాపేట, నవంబర్ 12: రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వేములలో బియ్యం తరలిస్తున్న వాహనాన్ని మంగళవారం గ్రామస్తులు పట్టుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గ్రామానికి చేరుకొని బియ్యాన్ని పరిశీలించి రేషన్ బియ్యంగా గుర్తించినట్లు తెలిపారు. అందులో మొత్తం 13 క్వింటాళ్లు ఉండగా.. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

న్యాక్ గ్రేడ్ పెంచేందుకు కృషిచేయాలి

• పీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 12: పాలమూరు యూనివర్సిటీ న్యాక్ గ్రేడ్ పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పీయూ పరిపాలన భవనంలో ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధికారులతో నాక్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. నాక్ టీం సందర్శన సమయంలో ప్రతి అంశానికి సంబంధించిన డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రేడింగ్ పెరిగితే వర్సిటీకి అదనపు నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, ఐక్యూఏసీ డైరెక్టర్ నూర్జహాన్, పరీక్షల నిర్వహణ అధికారి రాజ్‌కుమార్, జేడీ భాస్కర్, పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, పీయూ పీఆర్వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో వీసీ, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

నారాయణపేట, నవంబర్ 12 : జిల్లాలో నేరాల నియంత్రణపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని డీఎస్పీ లింగయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసు నమోదు నుంచి చార్జ్‌షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో, గ్రేవ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. వాహనాల తనిఖీలు, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైజ్‌తో తనిఖీ చేయడంతోపాటు నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. కళాబృందాల ద్వారా షీటీం, సీసీ కెమెరాల వినియోగం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీఐలు శివశంకర్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, ఎస్సైలు వెంకటేశ్వర్లు, కుర్మయ్య, రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

బీసీలు చైతన్యవంతులు కావాలి

• ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 12: ఎన్నో ఏళ్లుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీసీలు చైతన్యవంతులుగా ఎదిగి ముందుకు సాగాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు అన్నారు. బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని గాయత్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీసీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులు బీసీ వాదానికి అనుకూలంగా ఉన్నాయని, ఐకమత్యంతో పోరాడి రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలు ఆర్థిక, సామాజికంగా ఎదిగేందుకు రాజ్యాధికారమే దోహదపడుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ పేరుతో 4శాతం లేని అగ్రకులాలు 10 శాతం రిజర్వేషన్ పొందుతున్నారని, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే.. బీసీలకు మాత్రం 27శాతం అమలు చేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యారావు మాట్లాడుతూ.. బీసీలు మాట్లాడిన, ప్రశ్నించిన ప్రభుత్వాలు తప్పుపట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్, కుల సంఘాల జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న ఉన్నారు.

మాట్లాడుతున్న చిరంజీవులు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, నవంబర్ 12 : డిసెంబర్ 14 నిర్వహించే జాతీయ లోక్ అదాలతను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా కోర్టులో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకునేలా పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 6500 కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్, అడిషనల్ జడ్జి సయ్యద్ జకియాసుల్తానా, ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి మహ్మద్ అబ్బుల్ రఫీ

జాతీయస్థాయిలో ప్రతిభచాటాలి

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 12: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహించే జాతీయస్థాయి గో గేమ్ పోటీలకు ఉమ్మడి జిల్లా జట్లు సీనియర్, సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో బాల, బాలికలు మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సద్దల గుండుపాఠశాలలో క్రీడాకారులకు కౌన్సిలర్ స్వప్నయాదవ్, గో గేమ్ రాష్ట్ర అధ్యక్షుడు నసురుల్లా హైదర్, ఉపాధ్యక్షుడు ఎండీ షకీల్, కార్యదర్శి అఫ్రోజ్ టీ షర్ట్స్ అందించి అభినందించారు. జాతీయస్థాయిలో పోటీల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న కమిటీ సభ్యులు